

# దళిత సాధికారత


DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

January - June, 2025 | For private circulation only | Volume - 9 • Issue - 18





## మహిళాభ్యుదయం తోనే సమాజాభివృద్ధి

– బి. రామాంజనేయులు,
శాసనసభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం

వెనుకబడి ఉన్నామనే భయం వదిలేసి ధైర్యంగా ముందుకు వెళ్ళడం ద్వారానే స్త్రీలు సాధికారతను సాధించగలరని **ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు బి. రామాంజనేయులు అన్నారు**. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **“క్షేత్రస్థాయి మహిళా నాయకుల 4వ రాష్ట్ర సదస్సు”ను** గోరంట్ల లోని డి-స్క్వేర్ కన్వెన్షన్ హాల్‌లో **నిర్వహించారు.** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయమే ధ్యేయంగా రూపకల్పనచేసి, అమలు చేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



**మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు** మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా నిలుస్తున్న మహిళలను గుర్తించి, గౌరవించి వారిని ప్రోత్సహించేందుకు డిబిఆర్‌సి చేస్తున్న ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలోని మహిళలు అందరికీ సమాన హక్కులు సాధించేందుకు హిందూ కోడ్ బిల్లు ద్వారా డా॥ బి.ఆర్. అంబేద్కర్ పునాదులు వేశారని వివరించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి, సంక్షేమం కొరకు అవిశ్రాంతంగా పనిచేస్తున్న డిబిఆర్‌సి సంస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని, తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారన్నారు.



**డిబిఆర్‌సి డైరక్టర్, అల్లడి దేవకుమార్** మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో ప్రత్యేకించి నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు డిబిఆర్‌సి గత 5 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని వారు తెలియజేశారు.

ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే ..నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్






**నాబార్డ్, డి.డి.ఎమ్. శరత్‌బాబు** మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆహార ఉత్పత్తి, పశువుల పెంపకం మరియు వివిధ అనుబంధ వ్యవసాయ రంగాల అభివృద్ధికి హహిళలు భాగస్వాములవుతున్నారని అన్నారు. అగ్రికల్చర్, హార్టీకల్చర్ అనుబంధ శాఖల్లో ఉన్నటువంటి వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు.

**ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో కమ్యూనిటీకి అందించిన సేవలకు గాను 6 జిల్లాల నుండి ఎంపిక చేయబడిన 20 మంది మహిళా నాయకులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా పురస్కారాలు అందజేయడం జరిగింది. డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ జె. నాగలక్ష్మి అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్శిటి ప్రొఫెసర్ శాంతిశ్రీ, ప్రముఖ సైకాలజిస్ట్ ప్రొఫెసర్ ఎన్. అరవింద్, డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రాం మేనేజర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, దళిత ఆదివాసీ బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కార్యదర్శి డా॥ బి. రమణమూర్తి, ట్రైనింగ్ & మానిటరింగ్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత, రీజనల్ కోఆర్డినేటర్స్ జామి రమాదేవి, దార్ల కోటేశ్వరరావు, మల్లెల చిన్నప్ప మరియు వివిధ జిల్లాల నుండి 200 మంది మహిళా నాయకులు పాల్గొన్నారు.** ✸





రాష్ట్ర సదస్సు

# ఎస్సీ, ఎస్టీలకు వనరుల్లో వాటా కల్పించాలి

**– జీ.ఎస్.ఆర్.కే.ఆర్. విజయకుమార్,** రిటైర్డ్ ఐఎఎస్ అధికారి

దళిత ఆదివాసీల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల మార్పు కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జీ.ఎస్.ఆర్.కే.ఆర్. విజయకుమార్ కోరారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అధ్యక్షతన ఇన్నర్ రింగ్‌రోడ్డులోని డి–స్క్వేర్ కన్వెన్షన్ సెంటర్‌లో **'ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సవాళ్ళు, సమగ్రాభివృద్ధికి దృక్పథాలు, మార్గాలు"** పై మార్చి 17న రాష్ట్ర సదస్సును నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాలు స్వతంత్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తున్నప్పటికీ అవి అమలు చేయడంలో సరైన కార్యాచరణ లేకపోవడం వల్ల ఆ పథకాలు ఎస్సీ, ఎస్టీలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి పి.వి. రమేష్ జూమ్‌లో మాట్లాడుతూ కనీస అవసరాలు కూడు, గూడు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రతీ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతిక అంశాలపై ఎస్సీ, ఎస్టీలను చైతన్యపరచాలని, అందుకు దళిత గిరిజన సంఘాలు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

**కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ శారదాదేవి, చిట్టిబాబు, చుక్కా నాగభూషణం, మురికిపూడి దేవపాల్, దాక్టర్ బి. రమణమూర్తి, మల్లెల చిన్నప్ప, డా॥ఉమామహేశ్వరరావు, చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, హేమలత తదితరులున్నారు.** *



డొక్కా మాణిక్యవరప్రసాద్
మాజీ మంత్రివర్యులు



# అంతరాలు తగ్గించేలా బడ్జెట్ కేటాయించాలి

- **అల్లడి దేవకుమార్,** రాష్ట్ర కన్వీనర్, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్




సమావేశంలో ప్రసంగిస్తున్న అల్లడి దేవకుమార్

**రాష్ట్రం** లోని సామాజిక, ఆర్థిక, అసమానతలను దృష్టిలో పెట్టుకొని దళిత, గిరిజన ప్రాధాన్యాలకు అనుగుణంగా 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక అరండల్‌పేటలోని ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల భవన్‌లో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో సభ జరిగింది. సభకు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ సబ్‌ప్లాన్ లక్ష్యాలకు అనుగుణంగా దళిత గిరిజనులు, ఇతరుల మధ్య అంతరాలను తగ్గించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు ప్రజల భాగస్వామ్యంతో రూపొందించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర సమన్వయకర్త బి. రమణమూర్తి మాట్లాడుతూ ఎస్సీ-17.30 శాతం, ఎస్టీ-6.06 శాతం జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బడ్జెట్‌వాచ్ జిల్లా అధ్యక్షుడు చంద్రనాయక్, హేమలత, నంగారభేరి అధ్యక్షుడు కృష్ణానాయక్, నిర్మల, రమేష్, రవితేజ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ✱




పల్నాడు జిల్లా బడ్జెట్‌వాచ్ సమావేశంలో ప్రసంగిస్తున్న అల్లడి దేవకుమార్



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు-జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

ఏలూరు

# నేటికీ ఆర్థిక, సామాజికాభివృద్ధిలో దళిత గిరిజనుల వెనుకబాటు

**దళిత** బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏలూరు, ఎన్.ఆర్. పేట లోని లేడీస్ క్లబ్ నందు ఏలూరు జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు జరగలేదన్నారు. మూడు నెలల ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ఉన్నదని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా నేటికీ దళిత గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ ఏర్పడిన తర్వాత సక్రమంగా అమలు కాకపోవడమే దీనికి కారణమన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలలో ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ బడ్జెట్ నిధులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని దేవకుమార్ విజ్ఞప్తి చేశారు.

**మెండెం సంతోష్‌కుమార్** మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌లకు పదవులు ఉన్నప్పటికీ నిర్ణయ అధికారాలు పరిమితంగా ఉన్నాయన్నారు. ఎప్పుడైతే ఎస్సీలు, ఎస్టీలకు కింది స్థాయి నుండి పైస్థాయి వరకు అధికారంతో పాటు నిర్ణయాధికారాలు ఉంటాయో అప్పుడు మాత్రమే వారు అభివృద్ధి చెందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బి. రమణమూర్తి, ఏలూరు జిల్లా ఎస్.సి. బార్ అసోసియేషన్ సెక్రటరి డేనియల్, మేతర అజయ్‌బాబు, లక్ష్మీకుమారి, వెంకటేశ్వరరావు, వాసే జయపాల్, డిబిఆర్‌సి సిబ్బంది గోసాల ఝాన్సీరాణి, బలె సురేష్ తదితరులు పాల్గొన్నారు. ✱

# బాలలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగ ప్రవేశిక

– ప్రఖర్ జైన్, ఐఏఎస్
జాయింట్ కలెక్టర్, బాపట్ల జిల్లా

**దళిత** బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా డీబీఆర్‌చే రూపొందించబడిన **"బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక"** పుస్తకాన్ని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆవిష్కరించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలలు సైతం రాజ్యాంగ ప్రవేశికను చక్కగా అర్థం చేసుకోవాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి ఈ పుస్తకం ప్రచురించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు రాజ్యాంగ స్ఫూర్తిని, రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన పదాల అర్థాలను తెలియజేసే విధంగా బొమ్మలతో రూపొందించిన ఈ పుస్తకం అద్భుతంగా ఉందని డి.బి.ఆర్.సి.ని ప్రసంసించారు.



**"బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక"** పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

డి.బి.ఆర్.సి.రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన రాజ్యాంగం దేశ పౌరులందరూ సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం కలిగి ఉండాలని ప్రజలందరికీ సమాన అవకాశాలు, హక్కులు కల్పించిందని అన్నారు. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగ స్ఫూర్తిని తెలియజేస్తుందని, అందుకే డి.బి.ఆర్.సి. పీఠికలోని అంశాల్ని విద్యార్థి లోకానికి తెలియజేసే లక్ష్యంగా ఈ పుస్తకాన్ని ప్రచురించించడం జరిగిందని ఆయన వివరించారు.

ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, డి.బి.ఆర్.సి. ప్రతినిధులు భగావాన్‌దాస్, ఎన్. శ్రీలత తదితరులు పాల్గొన్నారు. ✱

# కార్మికుల న్యాయం, భద్రత, గౌరవం కోసం.. అఖిల భారత కార్మిక గౌరవ యాత్ర

**దేశవ్యాప్తంగా** కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యలను పరిష్కరించడం కోసం పనిచేస్తున్న 'వర్కింగ్ పీపుల్స్ చార్టర్' భారతదేశంలోని అసంఘటిత కార్మికులను ఐక్యంగా నిలబెట్టేందుకు, వారి శక్తిని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ యాత్ర 12 రాష్ట్రాల మీదుగా ప్రయాణించి, 2025 ఫిబ్రవరి 25న న్యూఢిల్లీ, జంతర్‌మంతర్‌లో ముగియనుంది. అసంఘటిత కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ప్రారంభ సభలో ఇండియన్ లేబర్‌లైన్ పాల్గొన్నది.

- **విజయవాడ:** భారతదేశంలో అసంఘటిత శ్రామిక సమ్మాన్ యాత్రను శనివారం విజయవాడలో విజయవంతంగా నిర్వహించారు. వివిధ అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులను ఏకంచేసి ఆర్ఆర్‌పేట నుంచి ర్యాలీగా పాదయాత్ర ప్రారంభమై సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్ వరకు కొనసాగింది. న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని పరిస్థితులు, సామాజిక భద్రత, కార్మికుల ప్రాథమిక రక్షణతో మొదలైన డిమాండ్లను నెరవేర్చాలని సంఘ నేతలు డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులందరికీ సమగ్ర సామాజిక భద్రత పథకం న్యాయమైన వేతనాలు, ఆరోగ్యకరమైన పని పరిస్థితులు కల్పించాలని పేర్కొన్నారు.

- **గుంటూరు:** అఖిల భారత కార్మిక గౌరవ యాత్ర గుంటూరులో ఘనంగా ప్రారంభమైంది. ఈ యాత్ర శారదా కాలనీ 1వ లేన్ నుండి 31వ లేన్ వరకు ర్యాలీగా కొనసాగింది. వివిధ అసంఘటిత రంగాల కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తగిన వేతనాలు, భద్రతతో కూడిన పని పరిస్థితులు, సామాజిక భద్రత, కార్మికుల హక్కులు పరిరక్షణ వంటి ముఖ్యమైన డిమాండ్లతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి వర్కింగ్ పీపుల్ కూటమి కన్వీనర్ బ్రదర్ వర్గీస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా డిబిఆర్‌సి ఉప సంచాలకులు చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, సిస్టర్ వ్యకుల మేరి, సిస్టర్ జస్టసు, ఇండియన్ లేబర్‌లైన్ సభ్యులు పాల్గొన్నారు. ✱




**"భారతదేశ అసంఘటిత శ్రామిక సమ్మాన్ యాత్ర"**ను గుంటూరులో జెండాఊపి ప్రారంభిస్తున్న వర్కింగ్ పీపుల్స్ కూటమి కన్వీనర్ వర్గాస్, డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్, డిప్యూటి డైరక్టర్ సిహెచ్ శామ్యూల్ అనిల్‌కుమార్, ఇండియా లేబర్‌లైన్-ఏ.పి. ప్రతినిధులు



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు-ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




కార్మికుల ఛార్టర్ ఆఫ్ డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఇండియన్ లేబర్‌లైన్ ఆధ్వర్యంలో కార్మిక హక్కుల ప్రచారయాత్ర

**గుంటూరు:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు ఇండియా లేబర్‌లైన్ సంయుక్తంగా కార్మికుల చైతన్య ప్రచార రథయాత్రను స్థానిక గోరంట్లలోని డిబిఆర్‌సి కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల గురించి అవగాహన కల్పించి వేతన సమస్యలను నమోదు చేసుకొని వాటిని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడం దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యమని డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ తెలిపారు. కార్మికులు అందరూ తమ పనులు కోసం ఎదురుచూసే ప్రాంతాల్లోకి ఈ ప్రచారరథం వెళ్ళడం వలన కార్మికులకు వచ్చే వేతన సమస్యలు, పీఎఫ్, ఇఎస్ఐ సమస్యలు నమోదుచేస్తే పరిష్కారం అందుతుందని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హనుమత్‌సాయి అన్నారు.



డిబిఆర్‌సి కార్యాలయం వద్ద ఇండియా లేబర్‌లైన్ గోడపత్రిక ఆవిష్కరణ

డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఇండియా లేబర్‌లైన్ ద్వారా కొన్ని వేలమంది కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్మిక సమస్య కూడా పరిష్కారమవుతుందని చెప్పారు. ఈ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 1-800-833-9020. ఈ సదవకాశాన్ని కార్మికులందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఇండియా లేబర్‌లైన్ స్టేట్ కోఆర్డినేటర్ మాధవరావు మాట్లాడుతూ, ఈ లేబర్‌లైన్ ప్రచార చైతన్య రథయాత్ర గుంటూరులో 3 రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి సంస్థ సిబ్బంది, లేబర్‌లైన్ గుంటూరు ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, విజయవాడ ఫీల్డ్ ఆఫీసర్‌లు ఈశ్వర్ మరియు కనకదుర్గ పాల్గొన్నారు. ✱

# సంచార జాతుల అభ్యున్నతికై డిబిఆర్‌సి నిరంతర కృషి

**దేశ జనాభాలో దాదాపు 12 నుంచి 15 శాతంగా ఉన్న సంచార జాతులవారు నేటికీ సామాజికంగా, ఆర్థికంగా స్థిరత్వం లేకుండా, రాజ్యాంగ హక్కులకు నోచుకోకుండా ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా..దుర్భర పరిస్థితులలో జీవిస్తున్న వీరి స్థితిగతులలో మార్పు తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంచార జాతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఉపాధి అవకాశాలు, ప్రత్యామ్నాయ జీవనోపాధులు గురించి తెలియజేస్తూ వారిలో చైతన్యం కల్పించడం కోసం ఏలూరు, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో అవగాహనా సదస్సులు నిర్వహించింది.**



**ఎన్టీఆర్ జిల్లా:** జి.కొండూరు, మైలవరం గ్రామాలలోని బీసి కాలనీల్లో నివసిస్తున్న సంచార వర్గాల వారికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సాయంత్రం విద్య, ప్రభుత్వ పథకాలపై మరియు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది. డిబిఆర్‌సి డిప్యూటి డైరెక్టర్ శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంచార జాతులకు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలను విధిగా చదివించాలని, పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బందిని ఎప్పటికప్పుడు కలుసుకొని తాము ఎదుర్కొంటున్న పలు ఆరోగ్య సమస్యలను తెలియజేయాలన్నారు. అలాగే జి.కొండూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరచు వెళ్ళి అక్కడ ప్రభుత్వం అందిస్తున్న పలు ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అనారోగ్య సమస్యల నుండి బయటపడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ జాబ్ కార్డును కలిగి ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ బటపర్తి రాజు, రీజనల్ కోఆర్డినేటర్ రమాదేవి, సిటీ కోఆర్డినేటర్ అనిత నందేటి, ఓఎల్సి కోఆర్డినేటర్ డి. అమల తదితరులు పాల్గొన్నారు.

**బాపట్ల జిల్లా:**




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు, సంచార జాతుల వారికి సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని చీరాల మండలం లోని అక్కాయిపాలెం పంచాయితీ జంగిలి కోటేశ్వరరావు కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్‌దాస్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లకు, సంచార జాతులకు ప్రభుత్వపరంగా అన్ని సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం డ్వాక్రాలలో చేరి ఆ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. బిడ్డలను చదివించుకోవడం ద్వారా వారికి ఉన్నత భవిష్యత్తును ఇవ్వాలని సూచించారు. మెప్మా నందు పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీల ప్రసాద్, అమృత అంబేద్కర్, సుందరమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. *



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి. ఆర్. అంబేద్కర్





**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో**

# ఓఎల్‌సి పిల్లల విహార యాత్ర




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2025 జనవరి మరియు ఫిబ్రవరిలో గుంటూరు, పల్నాడు, విజయవాడ, ఏలూరు జిల్లాలలోని 15 అవుట్డోర్ లెర్నింగ్ సెంటర్‌లకు చెందిన పిల్లల కోసం విజ్ఞాన, విహార యాత్రలను నిర్వహించింది.**

మొత్తం 274 మంది పిల్లలు ఈ విహార యాత్రలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాల వారీగా విహారయాత్రకు పిల్లల్ని తీసుకు వెళ్ళిన ప్రాంతాలు..

- గుంటూరు – **గాంధీ పార్క్**
- ఏలూరు – **గులాబితోట పార్క్**
- ఎన్టీఆర్ – **రాజీవ్‌గాంధీ పార్క్,** విజయవాడ
- పల్నాడు – **కోటప్పకొండ పార్క్,** నర్సరావుపేట

ప్రతి బృందానికి ఓఎల్‌సీ ఉపాధ్యాయులు సమన్వయకర్తలుగా, ప్రాంతీయ సమన్వయకర్తలు మార్గదర్శకులుగా ఉన్నారు. దీంతో పిల్లలందరికీ అద్భుతమైన అనుభవం లభించింది.

**నిర్వహించిన కార్యక్రమాలు:** ఈ విహార యాత్రల్లో ఆనందం, ఆరోగ్యం, అభ్యాసాలు కలిసి ఉండేలా ప్రత్యేకంగా రూపొందించారు. పిల్లలు స్లైడ్స్, స్వింగులు, పరుగుపందెం, రిలే రేసులు, అడ్డంకుల పందెం లాంటి ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రూప్ గేమ్స్, స్వేచ్ఛా ఆటలు వారిలో ఉత్సాహం పెంచాయి. పదాలను ఊహించే ఆటలు, నృత్యాలు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంచాయి.

కోటప్పకొండలో పిల్లలు ప్రకృతిని ఆస్వాదించి, అడవి జంతువులను పరిశీలించడం, అడవి విహారయాత్ర చేయడం ద్వారా పర్యావరణ అవగాహన పెంపొందించుకున్నారు. టీమ్ బిల్డింగ్ గేమ్స్, సహకార కార్యక్రమాలు పిల్లల మధ్య స్నేహం, సహకారం బలోపేతం చేశాయి. యాత్రసమయంలో పిల్లలకు పండ్లు, కేకులు, సమోసాలు, బిస్కట్లు, బిర్యానీ వంటివి అందించారు.

**ప్రధాన ఫలితాలు:** ఈ విహార యాత్రలు పిల్లల సమగ్రాభివృద్ధికి దోహదపడ్డాయి.

**సామాజికంగా** ఇతర ఓఎల్‌సీ పిల్లలతో కలిసి ఆటలాడి, స్నేహాలు ఏర్పరచుకొని, సంభాషణా నైపుణ్యాలు పెంచుకొన్నారు.

**శారీరకంగా** పరుగుల ఆటలు, క్రీడలు వారిలో దృఢత్వం, శక్తి, సమన్వయం పెంచాయి.

**గుర్తింపు, ఆలోచనా నైపుణ్యాలు..** పద ప్రయోగ ఆటలు, సమస్య పరిష్కారం వంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆలోచన, గుర్తింపు, తార్కికత, జట్టు భావనను పెంచాయి.

**జట్టు భావన, నాయకత్వం..** సాహస కార్యాలు, బృంద చర్చలు వారిలో ఆత్మవిశ్వాసం, సహకారం, పట్టుదలను పెంచాయి.

**ప్రకృతితో అనుభవాత్మక అభ్యాసం..** పార్కులు, అడవులు పరిశీలించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన, చిరస్మరణీయమైన క్షణాలను ఆస్వాదించారు. **ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న డిబిఆర్‌సి సిబ్బందికి, ఓఎల్‌సీ ఉపాధ్యాయులకు, సమన్వయకర్తలకు అదేవిధంగా సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు.** *




అమెజాన్ డొనేట్ కార్ట్, యునిసెఫ్‌ల సహకారంతో బెంగళూరులో నిర్వహించిన "Preparation to Action: Disaster Response Training" లో డిబిఆర్‌సి ప్రతినిధులుగా పాల్గొన్న అల్లడి దేవకుమార్, శామ్యూల్ అనిల్‌కుమార్




నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన Post Disaster Needs Assessment (PDNA) ట్రైనింగ్ లో పాల్గొన్న శామ్యూల్ అనిల్‌కుమార్

# వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధికి సహకారం

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాదుల కల్పనలో భాగంగా విశాఖపట్నంలో కంచరపాలెం, పెందుర్తి మరియు మధురవాడ, ఏకలవ్య కాలనీ, ఆర్‌అండ్‌బీ మరియు గాజువాక గిరిజా కాలనీ, ఎస్టీ కాలనీలో నివసిస్తున్నటువంటి రోడ్డు మీద కాగితాలు ఏరుకునే వేస్ట్ పిక్కర్ల కుటుంబాలు వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిలో భాగంగా 15 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల విలువగల చీపుర్లు, కిరాణా మరియు ఫినాయిల్, నీలిమందులు తయారుచేసుకోవడానికి సామాన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 55వ వార్డు కార్పొరేటర్ శశికళ, స్థానిక నాయకులు నగిరెడ్ల అవినాష్, దుప్పల్పూడి శ్రీను, అల్లా గోపి, డిబిఆర్‌సి ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎల్ నిఖిల, కమ్యూనిటీ మొబిలైజర్లు ధనలక్ష్మి, పి. అజయ్, గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. *





దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




వ్యవసాయ రంగంలోని ఆధునిక పద్ధతులు, సాంకేతిక పురోగతులను చిన్న, సన్నకారు రైతులకు అవగాహన కల్పించడం ద్వారా వారి పంట ఉత్పాదకత సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో డిబిఆర్‌సి చిన్న, సన్నకారు రైతులను గుంటూరు లాంలో ఏర్పాటు చేయబడిన **'ఏ.పి. అగ్రిటెక్ ఎగ్జిబిషన్-2025'** సందర్శనకు తీసుకువెళ్ళింది. సందర్శనకు వెళ్తున్న ప్రకాశం జిల్లా రైతుల వాహనాలను జెండా ఊపి ప్రారంబిస్తున్న డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్లు జె. నాగలక్ష్మి, జి. ఉమామహేశ్వరరావులు

పుల్లడిగుంట







# కృషి విజ్ఞాన కేంద్రంలోని ఆదర్శ వ్యవసాయ క్షేత్రాల సందర్శన

**దర్శి** లోని ఉద్యాన వ్యవసాయ పరిశోధన కేంద్రం మరియు కృషి విజ్ఞాన కేంద్రంలోని ఆదర్శ వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు 50 మంది ఎస్సీ, ఎస్టీ రైతులను తీసుకువెళ్ళడం జరిగింది. బిందు సేద్యంలో, మల్చింగ్ పద్ధతి విధానం గురించి తద్వారా ఉద్యాన పంటల సాగు విధానం గురించి ఉద్యాన పరిశోధన విభాగం సైంటిస్టులు తెలియజేశారు. తదుపరి దర్శి కృషి విజ్ఞాన కేంద్రం నందు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి. రమేష్ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై మరియు మొక్కజొన్న, మినుము, అపరాల సాగు విధానంపై అవగాహన కల్పించినారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టి. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నువ్వుపంట సాగు విధానం, వర్మి కంపోస్టు సాగువిధానం గురించి తెలియజేశారు. హోమ్ సైన్స్ శాస్త్రవేత్త మనసు మాట్లాడుతూ వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలకు సంబంధించిన కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునే అవకాశం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్స్ గుంటూరు నాగమణి, తప్పెట దేవిడ్, గుత్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ఈ కార్యక్రమంలో ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి, కురిచేడు మండలాల నుండి ఎస్సీ, ఎస్టీ రైతులు పాల్గొన్నారు.** *

# మహిళల హక్కులు, సంక్షేమం, అభివృద్ధిపై అవగాహన సదస్సు



**సత్తెనపల్లి**

సత్తెనపల్లి టౌన్ 16వ వార్డు చెంచు కాలనీలో **మహిళా హక్కుల సంక్షేమం, అభివృద్ధిపై అవగాహన సదస్సును** డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు డిబిఆర్‌సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ హేమలత, రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, సచివాలయం మహిళా పోలీస్ నందిని హాజరయ్యారు.

**మహిళా పోలీస్ నందిని మాట్లాడుతూ** మహిళా రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని..వాటిని ధైర్యంగా వినియోగించుకోవాలన్నారు. గృహహింస, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డ్వాక్రా గ్రూపులో చేరాలని, కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపపడాలని, సమాజంలో గౌరవాన్ని పెంచుకోవాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

**కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ** స్త్రీ విద్య వల ఉపాధి, ఆర్థిక పరిపుష్టత, సమాజంలో గౌరవం లభిస్తాయన్నారు. పరిస్థితుల ప్రభావం వల్ల మీరు చదువుకోకపోయినా మీ పిల్లలను చక్కగా చదివించాలన్నారు. ఆ దిశగా ప్రోత్సహిస్తూ, సమాజంలో ధైర్యంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. చట్టాల గురించి వారికి తెలిసేవిధంగా చేయాలనీ, పని ప్రదేశంలో మహిళలకు జరిగే అన్యాయాల గురించి గురించి అవగాహన కల్పించారు.

**రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ** మొట్టమొదటి నుంచి శ్రద్ధ వహించి బాలికలకు విద్యాబుద్ధులు నేర్పించాలని, ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులను గురించి తెలుసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, గృహ హింస వంటి అంశాలలో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పినపాటి ఈశ్వరి, తిరుపతి క్రిస్టియనమ్మ, పచ్చిగుర్ల బేబీ మరియు చెంచు కాలనీ, బుడగ జంగాల కాలనీ మరియు యానాది కాలనీ తదితర ప్రాంతాల నుండి 52 మంది మహిళలు పాల్గొన్నారు. *

---

**బాపట్ల**

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బాపట్ల వెన్నెకలంటి నగర్ మరియు రాజీవ్‌గాంధీ కాలనీలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న మహిళలకు స్త్రీ సాధికారత, మహిళా హక్కులు, మహిళా సమానత్వం, సామాజిక మార్పులు, స్త్రీ విద్య వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మహిళలు ఇంట, బయట ఎదుర్కొనే సమస్యలను మహిళల పునరుత్పత్తి హక్కులు, మహిళలపై లైంగిక దోపిడీ లాంటి అనేక ఇతర సమస్యలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో కవిత, లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, మహిళలు పాల్గొన్నారు. *

---



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

**ప్రకాశం జిల్లా**

మహిళలు తమ రక్షణ చట్టాలు, హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర మహిళా ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎం. హేమలత పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండల పరిషత్ కార్యాలయంలో.. డిబిఆర్సి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ తప్పెట డేవిడ్ అధ్యక్షత వహించారు. కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ.. బాల్యంలో ఆడపిల్లలకు వివాహాలు చేయరాదని, ప్రతి మహిళా తల్లిగా, భార్యగా, బిడ్డగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న దేశంలో ఆడపిల్లలను రక్షించుకునేందుకు నేటికీ చట్టాలపై ఆధారపడాల్సిరావడం దురదృష్టకరమన్నారు. నేటి సమాజ అభివృద్ధిలో స్త్రీపాత్ర ఎంతో ముఖ్యమైనదని కొనియాడారు. **మండల వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ...** ప్రతి మహిళా అభివృద్ధి ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందినప్పుడే మన కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి, గృహ హింస వ్యతిరేక చట్టం, మహిళల ఆరోగ్య భద్రత, మహిళలను శారీరకంగా, మానసికంగా బాధించడం, వరకట్నం కోసం డిమాండ్ చేయడం, లైంగిక వేధింపులకు గురిచేయడం, మగ పిల్లలను కనాలని చెప్పడం నేరమని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి టి. శాంతిప్రియ తెలిపారు. సమజాభివృద్ధిని ఆ సమాజంలో మహిళల అభివృద్ధితో లెక్కిస్తారని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అన్న మాటలను డిబిఆర్సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు గుర్తుచేశారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడం సాధ్యం కాదన్నారు. అలాంటి ఈ సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత హేయమన్నారు. ఆడపిల్ల పెళ్ళికోసం కాదు, చదువు కోసం అని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు. ✸






**ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ, హేబిటెట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా సంయుక్తంగా విజయవాడలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై నిర్వహించిన మల్టీస్టేక్ హోల్డర్స్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అల్లడి దేవకుమార్**



# నివేశ స్థలాలు కేటాయించాలి

**– మల్లెల చిన్నప్ప, రీజనల్ కోఆర్డినేటర్**

**తమ** భుక్తి కోసం రోడ్ల వెంట పడేసివున్న చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలను ఏరుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వేస్ట్, హెయిర్ పిక్కర్లకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి గారికి విజ్ఞప్తి చేశారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా డిబిఆర్‌సి రాష్ట్ర ట్రైనీ కోఆర్డినేటర్ ఎం. హేమలత మాట్లాడుతూ గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో బుడగజంగాలు గత 50 సంవత్సరాలుగా సుమారు 70 కుటుంబాలు ఉండడానికి ఇళ్ళు లేక.. కనీసం మౌలిక వసతులైన కరెంట్, రోడ్లు, మంచినీరు లేక కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డిబిఆర్‌సి సిటీ కోఆర్డినేటర్ వడ్డే రవితేజ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు రాజధాని ప్రాంతంలో మంజూరు చేశారని, మంజూరైన పట్టాలు చేతికిచ్చి స్థలాలు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వారు ఉంటున్న స్థలం ఓ ప్రైవేటు వ్యక్తికి చెందిందని, ఆ వ్యక్తి ఇప్పుడు ఖాళీ చేయించడంతో ఆ కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ చొరవ తీసుకొని రోడ్డునపడ్డ కుటుంబాలకు ఆశ్రయం ఏర్పాటుచేసి వెంటనే నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరారు. **ఈ కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామం నుంచి 70 కుటుంబాల వేస్ట్ మరియు హెయిర్ పిక్కర్స్ స్త్రీ పురుషులు పాల్గొన్నారు.** *




**దళిత బహుజనుల సాధికారతకై అవిశ్రాంతంగా కృషి చేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ 33 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరులో జరిగిన వేడుకలలో పాల్గొన్న డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అల్లడి దేవకుమార్, డిప్యూటి డైరక్టర్లు శామ్యూల్ అనిల్‌కుమార్, జె. నాగలక్ష్మి, డా॥ జి. ఉమామహేశ్వరరావు మరియు వివిధ జిల్లాల డిబిఆర్‌సి ప్రతినిధులు.**

# వేస్ట్ పిక్కర్లకు ఆర్థిక అక్షరాస్యత, బీమా పథకాలపై అవగాహన




వేస్ట్ పిక్కర్లకు ఆర్థిక అక్షరాస్యత కల్పించడం, కేంద్ర బీమా పథకాల ప్రాధాన్యతను తెలియజేయడం ద్వారా వారికి సామాజిక భద్రతను కల్పించే లక్ష్యంగా.. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) ఆధ్వర్యంలో, ఆర్‌బిఐ, యూనియన్ బ్యాంక్ మరియు స్వచ్ఛంధ సంస్థ ఎస్.ఎస్.ఎ.ల సహకారంతో విశాఖ నగరంలోని ఎస్టీ కాలనీ, రాజేంద్రనగర్ మరియు వడ్లపూడి తదితర ప్రాంతాల్లోని వేస్ట్ పిక్కర్లకు ఆర్థిక అక్షరాస్యత, బీమా పథకాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో పొదుపు అలవాట్లు, బ్యాంకింగ్ గురించిన పరిచయం, అవగాహన కల్పించారు.

బ్యాంకు ఖాతా వుంటే కలిగే ప్రయోజనాలు, డిజిటల్ లావాదేవీలు ఎలా సురక్షితంగా ఉపయోగించాలో వేస్ట్ పిక్కర్లకు వివరించారు. సైబర్ మోసాలు, ఆన్లైన్‌లో పేమెంట్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను బ్యాంకు అధికారులు వారికి వివరించారు.

తరువాత ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకాలను గురించి వివరించినప్పుడు వారి నుండి మంచి స్పందన వచ్చింది. కొంతమంది వెంటనే తమ పేర్లను బీమా పథకాలలో నమోదు చేయించుకున్నారు. సదస్సులో పాల్గొన్న ఒక వృద్ధ మహిళ మాట్లాడుతూ..'ఇప్పటిదాకా మా కుటుంబానికి భవిష్యత్తులో ఏమైనా జరిగితే మాకు దిక్కెవరనే భయం ఉండేది. ఇప్పుడు మాకు బీమా ఉన్నందువల్ల.. రక్షణ లభించిందనే భరోసా, నమ్మకం కలిగింది' అని సంతోషం వ్యక్తం చేసింది. **ఈ కార్యక్రమాలలో డిబిఆర్సి విశాఖ జిల్లా కోఆర్డినేటర్ ఎల్. నిఖిల, విశాఖ సిటీ కోఆర్డినేటర్లు వై. ధనలక్ష్మి, పి. అజయ్ కుమార్, టి. గురునాథం, బ్యాంకు అధికారులు, పెద్దఎత్తున వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.** *



కార్మిక శాఖ కమిషనర్‌గా విజయవాడలో తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన గంధం చంద్రుడు, ఐ.ఎ.ఎస్.ను కలిసి రాజ్యాంగ ప్రవేశిక మెమెంటోను అందజేసిన డిబిఆర్సి మరియు ఇండియా లేబర్‌లైన్ సభ్యులు




రాష్ట్రస్థాయి వేస్ట్ పికర్ల సమ్మేళనంలో ప్రసంగిస్తున్న గుంటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ పులి శ్రీనివాసులు, I.A.S

# వేస్ట్ పికర్ల సంక్షేమానికి కార్పొరేషన్ సిద్ధం

**– పులి శ్రీనివాసులు,** కమిషనర్, గుంటూరు నగరపాలక సంస్థ

**గుంటూరు** మున్సిపల్ పరిధిలో జీవిస్తున్న వేస్ట్ పికర్ల సంక్షేమానికి కార్పొరేషన్ సిద్ధంగా ఉందని గుంటూరుమున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో గోరంట్లలోని డిస్కవర్ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేస్ట్ పికర్ల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధి లేక తగిన ఆదాయం పొందలేకపోతున్న వేస్ట్ పికర్లు ముందుకొస్తే కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణలో వారిని భాగస్వాములను చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి వెంటనే జారీ చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. మెప్మా పీడీ విజయలక్ష్మి వేస్ట్ పికర్ల కుటుంబాల్లోని మహిళలు, పురుషులు స్వయం సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పొందాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర నోడల్ అధికారి అనిల్‌కుమార్, డీబీఆర్‌సీ డైరక్టర్ అల్లడి దేవకుమార్, డిప్యూటీ డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, దేవపాల్, చిన్నప్ప, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. *






నర్సరావుపేటలో డిబిఆర్‌సి సమకూర్చిన రిక్షాలను వేస్ట్ పిక్కర్లకు అందజేస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు, ఐఎఎస్

## వేస్ట్ పిక్కర్లు ప్రత్యామ్నాయ జీవనోపాధులకు మరలాలి

**చెత్త సేకరణ** ద్వారా జీవనం సాగిస్తున్న వారు ఆ పని మానుకొని ఇతర పనుల్లో జీవనోపాధిని చూసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సమకూర్చిన రిక్షాలను నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన ఇద్దరు వేస్ట్ పిక్కర్లకు కలెక్టర్ అందించారు. పిల్లలను కూడా చెత్త సేకరణ పనులకు కాకుండా బడికి పంపించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుండి పై చదువుల వరకు ఉచితంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువు అందుతుందని, పిల్లలు బాగా చదివితే జీవితాన్ని ఉన్నతంగా మలచుకోవచ్చని, మీ జీవితాలు మారతాయని చెప్పారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపితే అక్కడ పౌష్టికాహారం అందుతుందని, ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. శ్రీనివాసరావు, డిఆర్‌ఓ మురళి, ఆర్‌డిఓ కె. మాధులత, డిబిఆర్‌సి నరసరావుపేట పట్టణ కోఆర్డినేటర్ టి. సాంబయ్య పాల్గొన్నారు. *

## వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతాను పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్

**చీరాల పట్టణం** విఠల్‌నగర్ రైల్వేగేటు సమీపం లోని స్మశానం వద్ద రోడ్డుపై చంటి బిడ్డలతో నివాసం ఉంటూ చెత్త సేకరించి జీవనం సాగించే కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ భగవాన్ దాస్.. బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి, చీరాల ఎమ్మెల్యే, ఎంఎం కొండయ్య గార్ల దృష్టికి తీసుకువచ్చారు.

వారి సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజా దర్బార్ ముగిశాక ఆ ప్రాంతాన్ని సందర్శించారు. చెత్త సేకరణతో జీవిస్తున్న అరవమాల కుటుంబీకుల సమస్యలను పరిశీలించారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సొంత ఇళ్ళు లేకపోవడంతో స్మశానంలోనే తాము జీవనం సాగిస్తున్నామని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తమకు తగిన గృహ వసతిని కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ కనెక్షన్, జీవనోపాధిని కల్పించాలని ఆయనను అభ్యర్థించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వెంకట మురళి హౌసింగ్ పీడితో ఫోన్లో మాట్లాడి తక్షణమే ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని, అందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

**చీరాల ఎమ్మెల్యే, ఎంఎం కొండయ్య మాట్లాడుతూ** మీ సమస్యలను తాను ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరిస్తానని, పథకాలు అందిస్తామని అన్నారు. అర్హులకు పెన్షన్లు, కుట్టు శిక్షణతో ఉపాధిని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కొండయ్య చొరవతో తమ ప్రాంతాన్ని కలెక్టర్ అధికారులతో పరిశీలించి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో చెత్త సేకరణ నివాసితులు, అరవ మాల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, కమిషనర్ అబ్దుల్ రషీద్, తహశీల్దారు గోపీకృష్ణ పాల్గొన్నారు. *



మాట్లాడుతున్న కలెక్టర్ మురళి, ఎమ్మెల్యే మాలకొండయ్య




గుంటూరు

# నైపుణ్యతే యువత ఉపాధికి మార్గం

– అల్లడి దేవకుమార్
ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, డిబిఆర్‌సి

**యువతీ, యువకులు** తమ వృత్తిలో నైపుణ్యత పెంచుకోవాలని, ఆ నైపుణ్యతే ఉన్నత స్థాయిని కల్పిస్తుందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ గోరంట్లలో జరిగిన “యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యత, అభివృద్ధి, అవకాశాలపై జిల్లాస్థాయి సదస్సు”లో తెలియజేశారు. ఈ సదస్సుకు డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంచుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని వివరించారు.


▲ అనిల్‌కుమార్

**డిప్యూటి డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ** ప్రస్తుతం కంప్యూటర్ డిజిటలైజేషన్ నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ అవకాశాలు సాధించుకోవాలని, వివిధ రకాల సబ్సిడీ మరియు సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని, దాని ద్వారా జీవితాలు బాగుపడతాయని తెలియజేశారు.


▲ హేమలత

**రాష్ట్ర మహిళా ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ** ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు రాలేదని నిరాశపడొద్దని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కల్పిస్తున్న వివిధ శాఖల నుండి యూనిట్లను ఉపయోగించుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని, మరో పదిమందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని గుర్తుచేశారు.


▲ శ్రీనివాసరావు

**సూపరింటెండెంట్, స్టెప్, గుంటూరు జిల్లా, శ్రీనివాసరావు మాట్లాడుతూ** యువత ప్రతి ఒక్కరూ ప్రణాళికను తయారుచేసుకొని లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని, చదువుకున్న ప్రతి ఒక్కరూ ఖాళీగా ఉండకుండా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు పొందాలని తెలియజేశారు.


▲ అంజలి

**యూనియన్ బ్యాంక్ నిర్వహించే స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమం “సమస్త” ఫాకల్టీ శ్రీమతి అంజలి మాట్లాడుతూ** నేటి యువతను స్వయం ఉపాధి బాటలో చైతన్యవంతులను చేసి ఉపాధి ద్వారా జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశ్యంతో “సమస్త” ద్వారా యువతీ, యువకులకు స్వయం ఉపాధిపై 17 రకాల రంగాలలో శిక్షణను అందిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఉచిత శిక్షణ, ఉచిత భోజనం మరియు సర్టిఫికెట్‌ను ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వ్యాపారవేత్తలుగా యువతను తయారుచేయడమే యూనియన్‌బ్యాంక్ లక్ష్యంగా పనిచేస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో బి. రమేష్, నిర్మల మరియు 100 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. ❋



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




నర్సరావుపేటలో జరిగిన జిల్లా సదస్సులో ప్రసంగిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీనివాసరావు. వేదికపై ప్రభుత్వ అధికారులు, డిబిఆర్‌సి పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప, రాష్ట్ర ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత తదితరులు

**ఏలూరు జిల్లా:** లేడీస్ క్లబ్, ఎన్ఆర్‌పేట నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సింగవరపు జ్యోతి అధ్యక్షతన ఏలూరు జిల్లాలో ఎస్సి, ఎస్టి యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్య, అభివృద్ధి అవకాశాలపై జిల్లాస్థాయి సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెట్‌వెల్ సిఇఒ శ్రీ కె. ప్రభాకర్ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, యువత నైపుణ్యాలు పెంచుకొని ఉద్యోగ అవకాశాలు అందుకోవాలని అన్నారు. ఒక వ్యాపారం లేదా ఒక యూనిట్ ప్రారంభించేటప్పుడు దానికి కావలసిన వనరులు అనగా స్థలం, డిమాండ్, సప్లై, అక్కడి పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. ఇటువంటి ఒడిదుడుకులు వచ్చినప్పుడు తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే ప్రతి వ్యక్తి విజయం సాధిస్తాడని అన్నారు.

ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీమతి వి. వరలక్ష్మి మాట్లాఉతూ జాబ్ మేళా జరిగేటప్పుడు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ ఉన్నవారికే మొదట ప్రాధాన్యత ఉంటుందని, తప్పకుండా చదువుకున్న ప్రతి ఒక్కరూ ఆధారాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు.

డిబిఆర్‌సి డిప్యూటి డైరెక్టర్ శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు యువత నైపుణ్యాలు కలిగి ఉండడం చాలా అవసరమని, చక్కని నైపుణ్యాలు కలిగిన వారికే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కూడా నైపుణ్యాలను పెంచుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ జె. రమాదేవి, గోసాల ఝాన్సీరాణి, బలే సురేష్ నేషనల్ కెరీర్ సర్వీస్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా:** యువత స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రా జాయింట్ డైరెక్టర్ బి. సుమలత పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం లోని రాయల్ గార్డెన్స్ లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత కోసం అనేక ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

రీజనల్ కోఆర్డినేటర్ జె. రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పి.డి., ఎ. శ్రీనివాసరావు, కరస్పాండెంట్ కె. శారద, విజయవాడ సిటీ కోఆర్డినేటర్ అనిత నందటి పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా:** యువతీ, యువకులు తమ వృత్తిలో నైపుణ్యత పెంచుకోవాలని, ఆ నైపుణ్యత ఉపాధి కల్పిస్తుందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు. దర్శి మండల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, అవకాశాలపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు జరిగింది. ⁕

భవనాన్ని గట్టి పునాది నిలబెట్టినట్లే విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశాన్ని నిలబెట్టుకోవాలి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# అంతర్జాతీయ
# మహిళా దినోత్సవం 2025




**మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించి వారిని గౌరవించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా మనం ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటాము. ఈ సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా దినోత్సవం-2025ను ఘనంగా నిర్వహించింది.**

**కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిబిఆర్‌సి డిప్యూటీ డైరక్టర్, జె. నాగలక్ష్మి ప్రసంగిస్తూ** ముందుగా మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల రక్షణకు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు గురించి అవగాహన కలిగి వుండాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికల హక్కులను రక్షించే లక్ష్యంగా మనం మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు.




ప్రసంగిస్తున్న నాగలక్ష్మి

చట్టపరంగా మహిళలకు రక్షణ కల్పించడానికి, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ..** నేటి మహిళలు ఎన్నో సవాళ్ళు, సమస్యలను ఎదుర్కొంటున్నారనీ, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. లింగ సమానత్వం గురించి, మహిళా సాధికారత యొక్క ఆవశ్యకతను వివరించారు. సమాజంలోని వివక్షతను మహిళలు ధైర్యంగా ఎదుర్కొనాలని, ఉద్యోగ, వ్యాపార రంగాలలో ఉన్నతస్థితికి చేరాలని ఆకాంక్షించారు.

**మాట్లాడుతూ** పౌరులందరికీ రాజ్యాంగం సమాన అవకాశాలు, హక్కులు కల్పించిందనీ, మహిళలను చిన్నచూపు చూడరాదన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ, రాణిస్తూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మహిళలకు వివక్షత లేకుండా సరైన విద్య, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా సామాజికాభివృద్ధిని సాధించవచ్చున్నారు.


**డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ** మహిళా రక్షణ చట్టాలను గురించి ప్రతి మహిళా తెలుసు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వారికోసం రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, చట్టాలను గురించిన అవగాహన కల్పించారు. హాజరైన మహిళలకు పలు ఆటల పోటల్ని నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. డిబిఆర్‌సి ఓఎల్‌సి కోఆర్డినేటర్ అమల వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. వివిధ జిల్లాల నుండి మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ✱



**అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిబిఆర్‌సి డైరక్టర్ ఎ. దేవకుమార్, డిప్యూటి డైరక్టర్లు శామ్యూల్ అనిల్‌కుమార్, జె. నాగలక్ష్మి, డా॥ జి. ఉమామహేశ్వరరావు, డిబిఆర్‌సి ప్రతినిధులు మరియు మహిళలు**



# మహిళా నాయకులకు నాయకత్వ లక్షణాలపై 2 రోజుల శిక్షణా శిభిరం




**మహిళల్లో నాయకత్వ లక్షణాలు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, కమ్యూనిటీ సమస్యలు గుర్తించి పరిష్కరించగలగడం, రాజ్యాంగ నిర్మాణం, వ్యవస్థల పనితీరుపై అవగాహన, తన తోటి సభ్యులను కలుపుకొని ఒక బృందంగా పనిచేయగలగడం, కొత్త మహిళా నాయకులను గుర్తించడం, తయారుచేయడం, నాయకులుగా ఎదిగేలా వారిని ప్రోత్సహించడం, సమాజంలోని విభిన్న దృక్పథాలు, అభిప్రాయాలు కలిగి వున్న వారితో ఎలా వ్యవహరించాలి, లక్ష్యాల్ని ఎలా చేరుకోవాలి.. తదితర అంశాలపై మహిళా నాయకులకు అవగాహన మరియు శిక్షణ కల్పించే లక్ష్యంతో వారికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఫిబ్రవరి 21, 22 తేదీలలో గుంటూరులోని డిబిఆర్‌సి కార్యాలయంలో నిర్వహించారు**

శిక్షణా శిభిరం రిసోర్స్ పర్సన్, కన్సెల్టెంట్ జి. జగదీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీలో అడుగడుగునా నాయకత్వం అవసరం అవుతుంది. ప్రతి సభ్యుడూ నాయకుడే.. అలాగే ప్రతి నాయకుడూ ఒక సభ్యుడే అన్నారు. నాయకుడు అనేవాడు కమ్యూనిటీ పనితీరుని పర్యవేక్షిస్తూ మెరుగుపరచాల న్నారు. ప్రతి విభాగంలో ఎక్కడ నాయకుడు ఉంటాడో, అతని విధులు, పనితీరు ముందుగా తెలుసుకొని ఉండాలని వివరించారు. అదేవిధంగా నాయకులకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన, సమాచారం ఉండడం ముఖ్యమన్నారు.

అనంతరం వారిచే ఒక ఎక్సర్‌సైజ్‌ను చేయించడం జరిగింది. శిభిరానికి హాజరైన మహిళా నాయకుల నుండి కొంతమందిని క్రమం తప్పకుండా సేవలు అందించే శాఖలుగా కొంతమందిని, కాలనీలలో ఎదుర్కొంటున్న సమస్యలను కొంతమంది మహిళలతో చార్ట్‌లపై వ్రాయించి, వారితో తిరిగి ఆయా అంశాలను చెప్పించడం ద్వారా వాటిపై అవగాహనను కల్పించారు.



శిక్షణలో పాల్గొన్న మహిళా నాయకులు

డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ.. మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు, రక్షణ గురించి వివరించారు. మహిళల హక్కులు పరిరక్షించడానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయపరమైన సమానత్వాన్ని అందించడానికి వివిధ చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. మహిళలకు జీవన హక్కు, గౌరవంతో జీవించే హక్కు, పురుషులతో సమానంగా వేతనాలు, ప్రసూతి సెలవులు.. ఇలా ఎన్నో రకాల అవకాశాలను రాజ్యాంగం మహిళలకు కల్పించిందని వివరించారు.

డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ జె. నాగలక్ష్మి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక అక్షరాశ్యతను కలిగివుండాలన్నారు. సమాజంలో మనకంటూ ఒక గుర్తింపు కోసం, మన లక్ష్యాలను సాధించడం కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగిఉండాలన్నారు. మన పిల్లలైనా సమానత్వం పొందేలా, వారికి సమానావకాశాలు అందేలా ప్రయత్నించాలని ఆకాంక్షించారు.

డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ మహిళలు అందరూ నిర్ణయాధికారం కలిగి ఉండాలన్నారు. కుటుంబంలో ప్రత్యేకపాత్ర పోషించే మహిళలకు ఏ సమస్యనైనా చాకచక్యంతో పరిష్కరించగలిగే సామర్థ్యం ఉంటుందని వివరించారు. వారికి సమస్యల పరిష్కారం విషయంలో నిర్ణయం తీసుకొనే హక్కు ఉందన్నారు. పిల్లల పెంపకం దగ్గరనుండి.. వారికి సంబంధించిన అన్ని బాధ్యతలలోనూ మహిళలకు నిర్ణయాధికారం ఉండాలన్నారు. అప్పుడే మహిళలు కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని వివరించారు. *

కేంద్ర సామాజిక, న్యాయ శాఖ ఆధ్వర్యంలో

# వేస్ట్ పిక్కర్ల సంక్షేమాభివృద్ధికి ‘నమస్తే’

**భారతదేశ** వ్యాప్తంగా చెత్త ఏరుకునేవారు ప్లాస్టిక్, అట్ట ముక్కలు, గాజు వస్తువులు, ఇతర పునర్వినియోగ వస్తువులను సేకరించే కార్మికుల జీవితాలను మరియు పని పరిస్థితులను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక కీలకమైన పథకమే నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్). వారి సేవల ను అధికారికంగా గుర్తించడం, వారి భద్రతను కల్పించడం మరియు వారికి సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం.

### అమలు చేస్తున్న సంస్థలు:

ఈ పథకాన్ని రెండు కీలక సంస్థలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయి.

- కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (MoSJE)
- జాతీయ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSKFDC)

### ముఖ్య ఉద్దేశ్యాలు మరియు ప్రయోజనాలు:

ఎంతో కాలంగా అనధికారంగా అణచివేతకు గురైన పారిశుధ్య కార్మికులకు మద్దతు వ్యవస్థను సృష్టించడం ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

- **అధికారిక గుర్తింపు:** అనధికారంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరినీ గుర్తించి, వారి అధికారిక డేటాబేస్‌ను రూపొందించడం.

**మెరుగైన పని పరిస్థితులు:** ప్రమాదకరమైన పారిశుధ్య పద్ధతులను అంతం చేసి, యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా కార్మికులకు భద్రత కల్పించడం.

**సామాజిక భద్రత:** కార్మికులను మరియు వారి కుటుంబాల ను ఆరోగ్య భీమా (ఆయుష్మాన్ భారత్), ఇ-శ్రమ్ పోర్టల్ రిజిస్ట్రేషన్, మరియు వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌ల వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం.

- **గౌరవం మరియు సమానత్వం:** పారిశుధ్య కార్మికుల సామాజిక గౌరవాన్ని పెంచి, వారిని అధికారిక ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడం.

### లక్షిత లబ్ధిదారులు మరియు అర్హత ప్రమాణాలు:

ఈ పథకం ప్రత్యేకంగా ఎటువంటి సామాజిక భద్రత లేని అనధికారిక పారిశుధ్య రంగం లోని కార్మికులను లక్ష్యంగా చేసుకుంది. ప్రయోజనాలు అత్యంత అవసరమైన వారికి చేరేలా అర్హత ప్రమాణాలు స్పష్టంగా నిర్వచించబడ్డాయి.

### ఎవరు అర్హులు:

- **అనధికారికంగా చెత్త మరియు వ్యర్థాలను ఏరుకునేవారు:** వీధులు, చెత్త కుండీలు లేదా ఇతర ప్రదేశాల నుండి అమ్మకం కోసం పునర్వినియోగ వ్యర్థాలను సేకరించే వ్యక్తులు.
- **సామాజిక భద్రత లేని కాంట్రాక్ట్ కార్మికులు:** కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నప్పటికీ, తమ యజమాని నుండి ఇఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర భీమా) మరియు పిఎఫ్ (భవిష్యత నిధి) వంటి ప్రయోజనాలు పొందని కార్మికులు.

### ఎవరు అనర్హులు:

- అధికారిక వ్యవస్థలో భాగమై లేదా ఇప్పటికే సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందుతున్న కార్మికులకు ఈ పథకం వర్తించదు.
- **అధికారికంగా నియమితులైన మునిసిపల్ కార్మికులు:** పట్టణ స్థానిక సంస్థల (యుఎల్‌బి) ద్వారా, కాంట్రాక్టర్, ద్వారా అయినా సరే, అధికారికంగా నియమితులైన వీధులు ఊడ్చేవారు లేదా ఇతర పారిశుధ్య సిబ్బంది.
- **ఇఎస్ఐ/పిఎఫ్ ప్రయోజనాలు పొందుతున్న కార్మికులు:** తమ యజమాని (యుఎల్‌బి, ప్రైవేటు సంస్థ లేదా ఎన్‌జివో) నుండి ఇప్పటికే ఇఎస్ఐ మరియు పిఎఫ్ వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలను పొందుతున్న ఏ కార్మికుడైనా అనర్హులు.

మొత్తంమీద, ఎటువంటి అధికారిక ఉపాధి రక్షణ లేకుండా పనిచేస్తున్న అత్యంత కీలకమైన పారిశుధ్య కార్మికుల భద్రత, గౌరవం మరియు సామాజిక-ఆర్థిక సాధికారతను నిర్ధారించడంలో నమస్తే పథకం ఒక ముఖ్యమైన ముందడుగు. *



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# 'నమస్తే' అమలు లో రిసోర్స్ ఆర్గనైజేషన్‌గా డిబిఆర్‌సిని ఎంపిక చేసిన జాతీయ సఫాయి కర్మచారి ఆర్థికాభివృద్ధి సంస్థ

నమస్తే పథకంలో భాగంగా వేస్ట్ పిక్కర్లను గుర్తించేందుకు రిసోర్స్ ఆర్గనైజేషన్‌లను ఎంపిక చేసేందుకు జాతీయ సఫాయి కర్మచారి ఆర్థికాభివృద్ధి సంస్థ (ఎన్‌ఎస్‌ఎఫ్‌కెడిసి) ఆసక్తి వ్యక్తీకరణకు పబ్లిక్ నోటిఫికేషన్‌ను ఇచ్చింది. డిబిఆర్‌సి దరఖాస్తును పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లోని 6 జిల్లాలకు డిబిఆర్‌సిని రిసోర్స్ ఆర్గనైజేషన్‌గా ఎంపిక చేసింది. దీనిలో భాగంగా ఆయా జిల్లాలలోని 30 మున్సిపల్ కార్పొరేషన్‌లు / మున్సిపాలిటీలలో వేస్ట్ పిక్కర్ల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైంది.



చీరాలలో నమస్తే నమోదు ప్రక్రియలో డిబిఆర్‌సి ప్రతినిధులు



ఉయ్యూరులో నమస్తే కార్యక్రమంలో ప్రసంగిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ వినయ్‌తేజ



కొండపల్లిలో నమస్తే కిట్‌ను అందజేస్తున్న మున్సిపల్ మేనేజర్ వెంకటరత్నం






నమస్తే కార్యక్రమంలో ప్రసంగిస్తున్న విజయవాడ ఎమ్‌హెచ్‌ఒ గోపాలనాయక్




నరసరావు పేటలో నిర్వహించిన నమస్తే కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సరావుపేట మున్సిపల్ కమిషనర్ యం. జస్వంత రావు




గుంటూరు లో నిర్వహించిన నమస్తే కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ అనిల్‌కుమార్ తదితరులు



పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో  నిర్వహించిన నమస్తే కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎమ్. రమేష్‌బాబు




అద్దంకి లో నిర్వహించిన నమస్తే కార్యక్రమంలో  ప్రసంగిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర.  వేదికపై డిబిఆర్‌సి ప్రతినిధులు భగవాన్, దార్ల కోటేశ్వరరావు తదితరులు



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# పాఠశాల మానేసిన పిల్లలకు వెలుగైన ఆశ

## - గుల్ల గౌరి కుటుంబం కథ

- గుల్ల గౌరి వయస్సు-28 సం॥
- భర్తపేరు-గుల్ల గణేష్
- కులం-ఎస్టీ ఎరుకుల
- నివాస ప్రాంతం-మధురవాడ
- కుటుంబ సభ్యులు-నలుగురు



### డిబిఆర్‌సి జోక్యానికి ముందు

మధురవాడలోని ఒక చిన్న గుడిసెలో నివసించే గుల్ల గౌరి..ఇద్దరు చిన్నారులకు తల్లిగా అవిశ్రాంతంగా శ్రమిస్తూ జీవిస్తున్నారు. వారి పెద్ద కుమార్తె 2 సంవత్సరం 5వ తరగతిలోకి అడుగుపెడుతుంది. చిన్న కుమార్తె 4వ తరగతిలో ఉంది. భర్త గణేష్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తారు. కానీ మద్యం అలవాటు కారణంగా సంపాదనలో ఎక్కువభాగం వృథా అవుతుంది. ఇంటికి తీసుకువచ్చే డబ్బు తక్కువగానే ఉండేది. కుటుంబ ఆర్థిక భారం పూర్తిగా గౌరి భుజాల మీద పడింది. తన ఆరోగ్యం కూడా బలహీనంగా ఉన్నప్పటికీ, అప్పుడప్పుడు డంపింగ్ యార్డులో పనిచేసి కొంత ఆదాయం సంపాదించేది. ఆ డబ్బుతోనే పిల్లలకు చదువు కొనసాగించాలనుకొంది. అందుకే, వారిని ప్రైవేటు పాఠశాల గణేష్ పబ్లిక్ స్కూల్‌లో చేర్పించింది. కానీ స్కూల్ ఫీజులు నిరంతరం చెల్లించడం గౌరి వంటి బలహీనవర్గ కుటుంబానికి చాలా కష్టమైంది. ఆమె ఎన్నిసార్లు ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం అనుకున్నప్పటికీ, భర్త మాత్రం ఒప్పుకోలేదు. అంతలో..గత సంవత్సరం కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఐదు నెలల పాటు ఫీజు చెల్లించక పోవడంతో ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్ళలేకపోయారు. చదువులో ఆసక్తి ఉన్నా, పేదరికం వారిని డ్రాపవుట్ అయ్యే పరిస్థితికి నెట్టేసింది. గౌరి గుండెనిండా ఆందోళన "నా పిల్లల భవిష్యత్తు కూడా నాలాగే చీకటిలో మిగిలిపోతుందేమో" అనే భయం ప్రతిరోజూ వెంటాడేది.

### డిబిఆర్‌సి జోక్యానంతరం

ఈ నేపథ్యంలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో మధురవాడలో విద్యాచైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ నిఖిల, నగర కోఆర్డినేటర్ గురునాథ్ విద్య ప్రాధాన్యతను గూర్చి వివరించారు. సమావేశం అనంతరం, గౌరి ధైర్యం చేసి తన సమస్యను డిబిఆర్‌సి టీమ్ ముందుంచారు. తన పిల్లలు స్కూల్‌కి వెళ్ళలేకపోతున్నారని, భవిష్యత్తు గురించి చాలా భయపడుతున్నానని కన్నీటితో వివరించారు. వెంటనే స్పందించిన డిబిఆర్‌సి టీం అదేరోజు ఆ స్కూల్‌కి వెళ్ళి ప్రిన్సిపల్‌ను వ్యక్తిగతంగా కలిశారు. పిల్లల పరిస్థితి, ఆర్థిక ఇబ్బందులు, గురించి వివరించి, వారితో చర్చించి, ఫీజులు తగ్గించేలా మరియు విడతల వారీగా చెల్లించేలా ఒప్పందం కుదిర్చారు. ఆ ప్రయత్నం ఫలించి, ఇద్దరు పిల్లలు తిరిగి గణేష్ పబ్లిక్ స్కూల్‌కి వెళ్ళగలిగారు. అదేకాకుండా, ఓఎల్‌సీ సెంటర్‌లో కూడా చేరి, అదనపు బోధనతో చదువులో మరింత స్థిరత్వం సాధించారు.

### గౌరి స్పందన

"నా పిల్లలు మళ్లీ పాఠశాలకు వెళ్ళగలుగుతున్నారంటే అది డిబిఆర్‌సి వల్లనే సాధ్యపడింది. వాళ్ళు మా సమస్యను తమదిగా భావించి, స్కూల్ వాళ్ళతో మాట్లాడి మార్గం చూపించారు. ఇప్పుడు నా కూతుళ్లు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్తున్నారు. ఈ సహకారాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను", అని గౌరి కృతజ్ఞతతో చెప్పారు.

### మార్పు యొక్క సందేశం

గుల్ల గౌరి కుటుంబం కథ కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. పేదరికం, వ్యసనం, కుటుంబ సమస్యలు- ఇవన్నీ కలిసి చిన్నారులను చదువు మానేసే స్థితికి నెట్టేస్తాయి. కానీ సమయానుకూలంగా సహకారం, మార్గదర్శకత్వం, ఆశ లభిస్తే ప్రతి బిడ్డా కూడా చదువుతో కొత్త జీవితాన్ని నిర్మించుకోవచ్చు. బాలల విద్య పట్ల నిబద్ధత ఉన్న డిబిఆర్‌సి సంస్థ కారణంగా వారు అందించిన సహకారం, ప్రోత్సాహంతో నేడు మధురవాడలోని ఇద్దరు చిన్నారులు మాత్రమే కాకుండా, మరెంతో మంది బాలలు తిరిగి చదువుకొనే అవకాశం, తోడ్పాటు లభించింది. *

ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే.. నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# పారిశుధ్య కార్మికులు, వేస్ట్ పిక్కర్లకు సామాజిక భద్రత, వృత్తి భద్రత మరియు ఆరోగ్యంపై శిక్షణ

**తిరుపతి**

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో మరియు టెట్రాప్యాక్ మద్దతుతో తిరుపతిలో ఇప్పటిదాకా 9 శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.**

ఈ కార్యక్రమాల్లో మొత్తం 270 పారిశుధ్య కార్మికులు మరియు వ్యర్థాల సేకరణ కార్మికులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల లక్ష్యం కార్మికుల వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, ఆరోగ్య, భద్రతా చర్యలపై అవగాహన కల్పించడం, సామాజిక రక్షణ పథకాల గురించి సమాచారం అందించడం, వారి చట్టపరమైన హక్కుల్ని బలోపేతం చేయడం. పట్టణ ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణలో వీరి కృషి యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

**1. వ్యర్థాల వర్గీకరణ:** చెత్తను వేరుచేసే సరైన పద్ధతులపై ఆచరణాత్మక శిక్షణ అందించబడుతుంది. రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం, డంపింగ్ యార్డులను తగ్గించడం మరియు పర్యావరణ పరిరక్షణలో దీని ప్రాముఖ్యతను వివరించారు.




శిక్షణ అనంతరం డిబిఆర్‌సి అందజేసిన రక్షణ పరికరాలతో పారిశుధ్య కార్మికులు

**2. ఆరోగ్య భద్రత:** శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, శారీరక నొప్పులు వంటి వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలపై చర్చించారు. రక్షణ పరికరాల వినియోగం, జాగ్రత్తలు మరియు ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించారు.

**3. సామాజిక భద్రత పథకాలు:** ప్రభుత్వం అందించే ఆరోగ్య భీమా, పింఛన్, పిల్లల విద్యా సహాయం వంటి పథకాల గురించి సమాచారం అందించారు. దరఖాస్తు విధానం మరియు అర్హతలపై మార్గదర్శకాలు ఇచ్చారు.

**4. చట్టపరమైన హక్కులు:** సరైన వేతనం, ఉద్యోగ భద్రత, వివక్ష నిరోధక రక్షణ మరియు న్యాయ సహాయం వంటి అంశాలపై చర్చించారు. కార్మికులు తమ హక్కులను వినియోగించుకునేలా ప్రోత్సహించారు.

**5. పిపిఇ కిట్ల పంపిణీ:** ప్రతి కార్మికునికి మాస్కులు, గ్లౌవ్‌లు, ఎప్రాన్‌లతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఇ) కిట్లు అందజేశారు. వాటిని సరైన రీతిలో ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమాలు కార్మికుల్లో స్వీయ గౌరవాన్ని పెంచాయి. తమ పనికి గుర్తింపు లభించిందని, సామాజిక గౌరవం పెరిగిందని కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఆరోగ్యం, హక్కులు మరియు భద్రతపై తమకు మరింత అవగాహన కలిగినట్లు తెలిపారు.

---




# పర్యావరణ అవగాహనా ప్రచార యాత్ర

**దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ ఆధ్వర్యంలో, టెట్రాప్యాక్ సహకారంతో "మన గ్రహాన్ని కాపాడుదాం-మన భవిష్యత్తును భద్రపరచుకుందాం' పేరిట తిరుపతిలో రెండు రోజుల ప్రత్యేక అవగాహన యాత్రను ప్రారంభించారు.**

ప్రచార రథాన్ని కమ్లేశ్ ఖోలియా (టెట్రాప్యాక్,ఢిల్లీ), డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్, డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్ సి.హెచ్.అనిల్‌కుమార్‌లు జెండాఊపి ప్రారంభించారు. 2 రోజుల పాటు జరిగిన ఈ అవగాహన యాత్రలో వాతావరణ మార్పులు, పర్యావరణ మార్పులపై విస్తృత అవగాహన కల్పించారు. వాతావరణ మార్పులవల్ల ఉష్ణోగ్రతల పెరుగుదల, అసాధారణ వర్షాలు, వరదలు, కరువు పరిస్థితులు ఎదురౌతాయని ప్రచార యాత్రలో వివరించడం జరిగింది.

**ప్రజలకు అందించిన ముఖ్య సమాచారం:** ■ గాలి-నీటి కాలుష్యం నివారించడానికి కొత్త మొక్కలు నాటాలి, చెట్ల నరికివేతను ఆపాలి. ■ తడి-పొడి చెత్తను వేరుచేసి పునర్వినియోగించాలి. ■ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. నీరు, విద్యుత్‌ను వృధా చేయొద్దు. ■ పర్యావరణ అవగాహన యాత్ర ద్వారా 'ఇప్పుడు ప్రకృతిని కాపాడితే రేపటి తరం బ్రతికించిన వాళ్ళమౌతాము' అనే స్ఫూర్తిదాయక సందేశం ప్రజలకు అందించబడింది.

డిబిఆర్‌సి నిర్వహించిన ఈ ప్రచార యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ ప్రచారం పర్యావరణ పరిరక్షణ దిశగా ఒక ముందడుగుగా నిలిచింది, ఆ దిశగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనుంది.




Tetra Pak® | DBRC Dalit Bahujan Resource Centre

# తిరుపతిలో ట్రాన్స్‌ఫర్మేటివ్ ప్రాజక్టును ప్రారంభించిన డీబీఆర్సీ, టెట్రాప్యాక్

టెట్రాప్యాక్ సహకారంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సి) ఎన్‌హేన్సింగ్ యాక్సెస్ టు ఎన్‌టైటిల్మెంట్స్, లైవ్లీహుడ్స్, హెల్త్ అండ్ ఎన్విరాన్మెంటల్ సస్టైనిబిలిటి ప్రాజక్టును తిరుపతిలో ప్రారంభించింది. వ్యర్థాలు ఏరుకునే ప్రజల ఉన్నతి లక్ష్యంగా ప్రారంభించబడిన ఒక కొత్త కార్యక్రమం. ఈ పనివారు నగర వ్యర్థాల నిర్వహణలో, రీసైక్లింగ్ వ్యవస్థలో కీలకమైన బాధ్యత వహిస్తారు కానీ తరచుగా ఆర్థికపరమైన సమస్యలు, సాంఘిక మినహాయింపులను ఎదుర్కొంటున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వారికి 10 స్టీల్ తోపుడు బళ్లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి చరణతేజ, అదనపు కమిషనర్, అమరయ్య, డిప్యూటి కమిషనర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చరణ్‌తేజ మాట్లాడుతూ విద్య, జీవనోపాధి, సామాజిక మద్దతును మెరుగుపరచడమే కాకుండా, వ్యర్థాలను ఏరుకునేవారి-పర్యావరణ సుస్థిరత గుర్తింపులేని ఈ ప్రజల అపురూపమైన తోడ్పాటును కూడా గుర్తించిన సమగ్రమైన కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు తాను డీబీఆర్‌సి, టెట్రాప్యాక్‌లను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి కమలేష్ ఖోలియా (సస్టైనబిలిటి మేనేజర్, టెట్రాప్యాక్), అల్లడి దేవకుమార్ (సీఈఓ, డీబిఆర్‌సి), సి. హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ (డిప్యూటి డైరక్టర్-ప్రోగ్రామ్స్, డిబిఆర్‌సి) కూడా హాజరయ్యారు. ●



విశాఖపట్నం

# వేస్ట్ పిక్కర్ల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం.. డిబిఆర్‌సి అవిశ్రాంత కృషి




- మంచినీరు, వీధిలైట్ల ఏర్పాటుతో మెరుగైన వేస్ట్ పిక్కర్ల జీవన పరిస్థితులు
- పథకాలు, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలతో పెరిగిన చైతన్యం
- ఓఎల్‌సీలు ఏర్పాటు చేయడంతో మళ్ళీ బడి బాటలో చిన్నారులు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) గత సంవత్సరం నుండి విశాఖ నగరంలోని గాంధీనగర్‌లో నివసిస్తున్న వేస్ట్ పిక్కర్ల జీవనాభివృద్ధి కోసం కృషి చేస్తోంది. వీరు రోజువారీగా చెత్తను సేకరించి, విక్రయించి వచ్చిన ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా.. భవిష్యత్ తరాలకు సురక్షితమైన మరియు విద్యావంతమైన వాతావరణం కల్పించాలన్న ఉద్దేశ్యంతో డిబిఆర్‌సి పలు చర్యలు చేపట్టింది.

**డిబిఆర్‌సి చేపట్టిన కార్యక్రమాలు..** ■ కమ్యూనిటీ ప్రజల సమస్యలను తెలుసుకోవడం మరియు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తోంది.

■ ప్రభుత్వ పథకాలపై, వ్యక్తిగత పరిశుభ్రతపై, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారికి పథకాలు అందేలా కృషి చేస్తోంది.

■ వేస్ట్ పిక్కర్ల పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఆశయంతో డిబిఆర్‌సి అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ (ఓఎల్‌సీ) లను స్థాపించింది. ఇందులో పిల్లలకు హోమ్‌వర్క్‌లో సహాయం చేయడం, సందేహాలు తీర్చడంతోపాటు.. విజ్ఞాన, విహార యాత్రలకు తీసుకెళ్తోంది. డిబిఆర్‌సి చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా పాఠశాలల్లో హాజరు శాతం, ఉత్తీర్ణతా శాతం పెరిగింది.

■ వేస్ట్ పిక్కింగ్‌లో ఆదాయాలు తక్కువగా ఉండడంతో వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధిపై అవగహన కల్పించి వారు వాటిని చేపట్టేందుకు ఆర్థికంగా సహకరించడం.

■ అన్ని ఏరియాలలో కమిటీలను ఏర్పాటుచేసి తమ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కలిసికట్టుగా పనిచేసే విధంగా ప్రోత్సహించడం.

**గాంధీనగర్‌ప్రజలపరిస్థితి:** ఇక్కడ 47 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరి జీవనోపాధి ప్రధానంగా వేస్ట్ పిక్కింగ్ మాత్రమే. రోజుకు రూ. 300 నుండి రూ. 500 వరకు మాత్రమే సంపాదించగలరు. ఈ ఆదాయం ద్వారా కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలు తీర్చుకోవాల్సి వస్తోంది.

**త్రాగునీటి సమస్య:** ఇక్కడి నీరు అందక కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. చాలాసార్లు త్రాగునీరు కొనుక్కోవాల్సి వస్తోంది. కమిటీ సమావేశాల్లో పాల్గొన్నవారు ఈ సమస్యను ప్రస్తావించారు. అందువల్ల దీనికి పరిష్కారం కోసం కృషి చేయాలని డిబిఆర్‌సి నిర్ణయించింది. ఈ సమస్యను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి కె.వి.ఎన్. శశికళ మరియు సచివాలయం సిబ్బందికి తెలియజేసి వినతిపత్రాన్ని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ తరుపున జిల్లా కోఆర్డినేటర్ నిఖిల మరియు సిటీ కోఆర్డినేటర్ అజయ్ అందజేశారు. దీనికి స్పందించిన నీటిపారుదల శాఖ ఎ.ఇ. గారు రోజుకి గాంధీనగర్‌లోని వేస్ట్ పిక్కర్లకు రెండు త్రాగునీటి ట్యాంకులు అందించేలా చర్యలు తీసుకున్నారు.

**వీధి లైట్ల సమస్య పరిష్కారం:** ఇక్కడి మరో ప్రధాన సమస్య వీధి లైట్లు లేకపోవడం. చీకట్లో పాములు వంటి విషపురుగులు సంచరించేవి. వర్షాకాలంలో పరిస్థితి మరింత కష్టతరంగా ఉండేది. ఈ సమస్యను కూడా కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకువెళ్ళడంతో.. ఎనిమిది కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేశారు.

**కమ్యూనిటీ స్పందన:** రెండు ప్రధాన సమస్యలైన– త్రాగునీరు, వీధిలైట్ల సమస్యలు పరిష్కారం కావడంతో గాంధీనగర్ ప్రాంతంలోని వేస్ట్ పిక్కర్లు హర్షం వ్యక్తం చేసున్నారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన డిబిఆర్‌సికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ✱



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణికి సబ్‌ప్లాన్ బడ్జెట్ కేటాయింపులుపై మెమొరాండంను ఇస్తున్న డిబిఆర్‌సి కోఆర్డినేటర్ జె. రమాదేవి, సోషల్ డెమెక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షలు మాదిగాని గురునాథం

---




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో

# సావిత్రిబాయి పూలే 194 వ జయంతోత్సవము

సావిత్రిబాయి పూలే 194వ పుట్టినరోజు సందర్భంగా అమరావతి అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు సావిత్రిబాయి పూలే పుట్టినరోజు వేడుకలు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిబిఆర్‌సి కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల అర్పించి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని మట్లాడూతు.. సావిత్రిబాయి పూలే ఆమె మహిళలకు ఆదర్శంగా ఉన్నారు. మొట్టమొదటి టీచర్‌గా ఆమెకు ప్రత్యేక స్థాయిని ఏర్పరచుకున్నారు. అతాగే ఇప్పుడు ఉన్న యువత ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆమె అంతఎత్తుకు ఎదుగుతూ తల్లిదండ్రులకు, సమాజానికి, విద్య నేర్పినటువంటి ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలని తెలియజేశారు.

డిబిఆర్‌సి కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ నేటి సమాజంలో యువత సావిత్రిబాయిపూలేని ఆదర్శంగా తీసుకుని మన జీవితంలో వెలుగుల బాట మీకుమీరే వేసుకోవాలని మానవ హక్కులు సామాజిక అంశాలు స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవ మండల అనే మహిళా సంఘాన్ని స్థాపించారని వివరించారు. *



ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజనుల సామాజిక, ఆర్ధికాభివృద్ధిపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో జూన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌లో పాల్గొని మైదాన ప్రాంతంలో నివసిస్తున్న యానాదుల సమస్యలపై ప్రజెంటేషన్ ఇచ్చిన డిబిఆర్‌సి ప్రతినిధులు డా. జి. ఉమామహేశ్వరరవు, జె. రమాదేవి

**ప్రకృతి వైపరీత్యాలు** సంభవించినప్పుడు బాధితులకు తక్షణ సహాయంగా నగదును వారి వ్యక్తిగత బ్యాంకు ఎకౌంటు లోని బదిలీచేసి వారిని ఆదుకున్నందుకు ప్రభుత్వము మరియు ప్రభుత్వేతర సంస్థలు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో డిబిఆర్‌సి స్టార్ట్ నెట్‌వర్క్ మరియు క్రిస్టియన్ ఎయిడ్‌ల సహకారంతో విపత్తుల సమయంలో మహిళలకు, అణగారిన వర్గాలకు చేసే నగదు సహాయం యొక్క ప్రభావంపై నిఖిల్‌రాజ్ మరియు ప్రసూన్‌సింగ్ బృందం అధ్యయనం చేసింది. దీనిలో కనుగొన్న అంశాలపై ప్రభుత్వ మరియు ఎన్‌జీవో సంస్థల ప్రతినిధులతో గుంటూరులో జూన్13న రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించి నివేదికపై విపులంగా చర్చించారు.



వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న సిఎయిడ్ ప్రతినిధి డా. హెన్నా




అధ్యయన నివేదికను విడుదల చేస్తున్న వివిధ ఎన్‌జిఒల ప్రతినిధులు



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




2024 లో సంభవించిన కృష్ణా వరదల సమయంలో డిబిఆర్‌సి చేసిన సేవలకు గాను 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఐ.ఎ.ఎస్. గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్



2024లో అణగారిన వర్గాలకు డిబిఆర్‌సి చేసిన సేవలకు గాను గణతంత్ర దినోత్సవ వేడుకలలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు, ఐ.ఎ.ఎస్. గారి నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప



2024లో సంభవించిన గోదావరి వరదల సమయంలో డిబిఆర్‌సి చేసిన సేవలకు గాను గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఐ.ఎ.ఎస్. గారి నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్, ఎస్. జ్యోతి, ఏరియా కోఆర్డినేటర్లు జి. ఝాన్సీరాణి, బి. సురేష్




భారత రాజ్యాంగ నిర్మాత, డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవితంలోని అరుదైన ఘట్టాలతో బాపట్లలో డిబిఆర్‌సి ఏప్రిల్ 14న ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించి పరిశీలిస్తున్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు **టి. కృష్ణప్రసాద్,** శాసనసభ్యులు **వేగేశన నరేంద్రవర్మ**




గుంటూరులో జనవరి 31న నిర్వహించిన క్షేత్రస్థాయి మహిళా నాయకుల 4వ రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథి వేమూరు శాసనసభ్యులు **నక్కా ఆనందబాబు** తో అవార్డుల గ్రహీతలు. వేదికపై డిబిఆర్‌సి డైరక్టర్ ఎ. దేవకుమార్, డిప్యూటి డైరక్టర్లు సి.హెచ్. అనిల్‌కుమార్, జె. నాగలక్ష్మి

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**

నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక, హోసన్న మినిస్ట్రీస్ దగ్గర, గోరంట్ల, అమరావతి రోడ్,
గుంటూరు–522 034. ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్: apdbrc@gmail.com